


# విడిపోని హృదయాలు

రచన : కె. సాంబమూర్తి

విడిపోని హృదయాలు వారిది. విడివడని జంటవారిది. ఎక్కడి కెళ్ళాల్సినా యిద్దరు కలసి వెళ్లవలసిందే. షికార్లకుగాని, దేవాలయాలకుగాని, సినిమాలకుగాని ఒకరి నొకరు విడిచివెళ్ళిన రోజంటూ లేదు. అంత గాఢంగా ప్రేమించుకొన్న ఆ లేత హృదయాలలో కలతలు చెలరేగాయి. ఒకరితో ఒకరు మాట్లాడడంలేదు, లక్ష్మియింటికి మూర్తి వెళ్ళడంలేదు. మూర్తియింటికి లక్ష్మి వెళ్ళడంలేదు. కారణం అప్పుడే స్నానం చేసి డాబాపై కురులు ఆర్చుకుంటున్న లక్ష్మికి వక లేఖ నిచ్చి వెళ్ళిపోయాడు 10 ఏండ్ల కుర్రాడు రమేష్. ఆతురతతో విప్పిచూచింది.

లక్ష్మి :

హృదయపూర్వకంగా ప్రేమించుకున్నాము. మన జీవితం ఎప్పటికి యిలాగే ఏ ఒడిదుడుకులు లేకుండా శాశ్వతంగా యుంటుందని కలలు కన్నాను. నీ సౌందర్యమూర్తిని నా హృదయంలో ఆరాదించాను. అదృష్టవంతుడనని విఱ్ఱవీగాను నీసాంగత్యంతో కాని, నీ విలా మారిపోతావని, నాకు ద్రోహంచేస్తావని ఏనాడు తలపలేదు. ఊరంతా కోడైకూస్తూయుంది నీగురించి వినలేకపోయాను. ప్రేయసీప్రియులలో ఎవరిపైగాని ఏదైనా చెడువార్తవిన్న ఏ ఒకరు సహించలేరని నీకు తెలియనిది కాదు. విన్నప్పటినుండి హృదయం నా స్వాధీనంలోలేదు. నానుండి విడిపోవని ఆశించాను. కానీ కథ అడ్డంతిరిగింది. ఇక నీవు స్వేచ్ఛగా బ్రతుకవచ్చు నీ యిష్టమొచ్చినట్లు సంచరించవచ్చు.

ఇట్లు, భగ్నహృదయుడు
మూర్తి.

ప్రశాంతమైన పాలబుగ్గల పసిడి ముఖము నల్లనయింది. నా మూర్తేనా యిలా వ్రాశాడు. ఇతనికేమి పిచ్చిపట్టలేదుకదా. చదువుకున్నవాళ్లు కూడా యిలా సందేహిస్తారా, నిజానిజాలు తెలియక ఎదుటి హృదయాలను యిలా బాంధిచడం వీర్లకు న్యాయమేనా? చెప్పుడుమాటలు విని ఇలా ఎంతమంది ప్రియులు ఎంతమంది ప్రియురాండ్లను బాధిస్తున్నారో పాపం. ఏమి తెలియని నన్ను మూర్తి ఎలా అపార్థం చేసుకున్నాడు. లోకం పాడులోకం యిటువంటి విషయాలు సృష్టించి, దండోరా వేయుడం లోకానికిసంతోషం. ప్రేమించుకున్నవారిని చూచి సహింపలేనిది యీ లోకం. పండువంటి పచ్చనిసంసారములలో చిచ్చుపెట్టె లోక మిది. కల్మషం లేని హృదయాలలో కఠిన రాక్షసత్వం కల్పించే లోకం యిది. జరుగని విషయాలనుకూడా జరిగిందని లోకం శాసించిందంటే అది శిలాశాసనముగా పరిగణించబడుతుంది. అందులో ఎంత నిజం, ఎంత అబద్ధం అని అర్ధంచేసుకోలేక తాళంవేస్తారు బాగా ప్రపంచజ్ఞానం కలిగి, పెద్దలమంటు వీధులలో తిరిగే పెద్దమనుష్యులు. అటువంటి యీ లోకంతో నామూర్తికూడా ఏకీభవించి నన్ను యిలా బాధిస్తున్నాడే కానీ, ఏనాటికయినా నిజం తెలిసి రాకపోతాడా అని అనుకున్నదే కానీ దుఃఖమాగలేదు. కన్నీరు మున్నీరుగా విలపించింది. ఎంతసేపు విలపించిందో కాని చురుకైన వేడి కిరణాలు మేల్కొలిపేంతవరకు లేవలేకపోయింది. ఏంటక్కా యిలా ఏడుస్తున్నావు ఒంటరిగా కూర్చుని అన్నది పద్మ. చూడు పద్మా, మూర్తి ఎలా మారిపోయాడో, నన్ను అపార్థంచేసుకొని యీవిధంగా జాబు వ్రాశాడు అని విషయాన్ని తెలిపింది. యీ మగవారు ఎప్పుడు యింతే అక్కా, రానీ నేను అడుగుతాను. ఆ లేత హృదయానికి తనపైగల ప్రేమకు సంతసించింది లక్ష్మి. లే పద్మా గుడికి వెళ్ళివస్తామంటూ యిద్దరు డాబాక్రిందికి దిగారు.

స్కూల్ ఫైనల్ వరకు చదివాడు మూర్తి, తొందరపడి ఏ కార్యంలోకి దిగే రకంకాదు. తనను గురించి కాని తన తాలూకు మరెవరినయినా గురించిగాని ఏ చెడ్డవార్తయినా వింటే, లోతుగా ఆరా తీసేవాడు మూర్తి. లక్ష్మినిగురించి తాను విన్నది నిజమేనా, నా లక్ష్మి ఇలా చేస్తుందా, అన్న ప్రశ్నలతో బుర్ర వేడెక్కింది మూర్తికి. లక్ష్మికోసం తను పడ్డ పాటును నెమరువేయసాగాడు. అబ్బ ఎంత బాధపడ్డాను లక్ష్మికోసం. ఇంటిలో తల్లి తండ్రులను, అక్క చెల్లెండ్రను, అన్నదమ్ములను సహితం లెక్కచేయక ప్రేమించానే, అటువంటి నాకా యీ ద్రోహం అని కుమిలి కుమిలి ఏడ్చాడు. తను ఎక్కడికయినా వెళ్లిపోతే, లక్ష్మిని మరచిపోతానేమోయని, ఆవిడ దూరమవుతుందేమోనని ఆ వూరిలోనే తను ఠికానా వేయడం తలచుకొని కృంగిపోయాడు. ఏమితోచక లేచి ఎక్కడికో పోతున్నాడు. ఎక్కడికి? కాలులాగుకపోతున్నవైపుకు బజారువీధిలో నడుస్తున్నాడు. వాటంతట అవి తొలగిపోతున్నాయో లేక తాను వాటిని తొలగిపోతున్నాడో తెలుసుకోలేని పరిస్థితిలో నడుస్తున్నాడు. వెళ్లి వెళ్లి తను లక్ష్మి రెండు మూడుసార్లు కలుసుకున్న దేవాలయానికి వెళ్లాడు. తాము తిరిగినచోట్ల విహరించినతోటలు, శయనించిన బండలు చూచి విచారించాడు. స్వామీ, నాకెందుకు యీ పరీక్ష. నా హృదయభారాన్ని అణచలేవా? ఆ శక్తి నీకు లేదా, లేక నన్ను యిలాగే కృశించమంటావా అంటూ ప్రాధేయపడ్డాడు. కొద్దిసేపు అలాగేవుండిపోయాడు. నీ లక్ష్మి నిర్దోషి, ఎందుకలా సందేహపడ్తావు అని మనసు ఘోషించినట్లయింది. వెంటనే లేచి యింటికి వెళ్లిపోయాడు. ఆ రాత్రి భోజనం కూడా రుచించలేదు. లక్ష్మిని గురించిన ఆలోచనలతో నిదురపట్టలేదు. ఉదయంలేచేసరికల్లా కన్నులు చింతనిప్పులవలె

ఎర్రటిరంగును దాల్చాయి. కాపీ(తాగి వీధిలో పడ్డాడు. అప్పుడే పోస్టుమేన్ కవరు యిచ్చిపోయాడు. ఆ పరిస్థితిలో మరెచ్చటినుండయినా జాబు వచ్చియుంటే తీసి చదివేవాడుకాదు. కాని లక్ష్మి గుండ్రని ముత్యములవంటి అక్షరములు ఆకర్షించాయి తీసిచూచాడు.

గౌరవనీయమూర్తీ :

నీవు ఇలా మారుతావని యీవిధంగా సందేహిస్తావని, యీ మాదిరి బాధపెట్టే లేఖ వ్రాస్తావని తలంచలేదు. నేను నీకు ఏలాటి ద్రోహంగాని చేయలేదు, చేయతలపెట్టనులేదు. నన్ను అనడానికి నీకెలా బుద్ధిపుట్టింది. యిన్ని రోజులుగా నన్ను ప్రేమించి నన్ను అర్థంచేసుకోలేకపోయావు. నీకోసమై నేను ఎంత కృంగి కృశించుతున్నానో నీకేం తెలుస్తుంది. చెప్పేడుమాటలు ఎవరినైనా నమ్మచేస్తాయి. కానివాటి నర్థంచేసుకోవడంలో వుంటుంది. నీవిలాచేస్తే నేనేం చేయగలను. నేను పతితనే, నీచవృత్తిలో జీవిస్తున్నదాన్నే. నేను నీకు అక్కరలేదు ఇకనైనా మంచివారిని ప్రేమించు. నాబోటి కులటలను కన్నెత్తికూడా చూడకు. ఎంతప్రాప్తివున్న అంతే జరుగును. ఎదురుగా నిన్ను అడగడానికి అవకాశంలేదు. అన్ని తెలిసి నన్ను ఇలా అనుమానించిన నిన్ను ప్రాథేయపడటం వృథాఅగునేమోనని అనుమానం. యిదే నా కడసారి వందనములు.

ఇట్లు
ఒకప్పటి మీ చరణదాసి 'లక్ష్మి'

మూలుగుతున్న నక్కపై తాటికాయ పడినట్లు మూర్తిపై కొండపడినట్లయింది. నిజమే నేను ఏది చూడకుండా లక్ష్మిని ఎందు కనుమానించాలి. క్షమాపణ కోరితే వప్పుకుంటుందా ? కానీ లక్ష్మి బండికిపోయే వేళయిందికదా అని గబగబా స్టేషన్‌వైపు నడిచాడు. కదుల్తున్న రైలు ఎక్కాడు. కొంతదూరం వెళ్ళాక కంపార్టుమెంటు నొకసారి కలయచూచి తనకండ్లు నమ్మలేకపోయాడు. అందులోనే వుంది లక్ష్మి. ఎవరూ పలుకరించుకోలేదు. ఎంత ఆకర్షనీయంగా యుంది నా లక్ష్మి. అనుమానించదగ్గ లక్షణా లేవీ కన్పించలేదే యీవిడలో అని అనుకున్నాడు.

లక్ష్మి సహజసుందరి. మడత నలుగని మైసూర్‌సిల్కు పచ్చనిచీర, షిఫాన్ జాకెట్టు ఆవిడ అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి. నాగుపాములవలె మెడకిరువైపుల వ్రేలాడుతున్న వాల్జడలు నలుపు రంగును మించియున్నాయి. స్కూలుఫైనలువరకూ చదివి గుమాస్తాగిరిచేస్తూయుంది. రోజు ఆఫీసుకు వెళ్లి వస్తూయుంటుంది. మరొకసారి ఆటువైపూ చూచి మూర్తి, అన్నీ వుండవలసిన హంగులే ఉద్యోగానికి తగ్గట్టు అలంకరణ, వినయం అన్నీ కొత్తవయినా అనుభవజ్ఞులమల్లే వున్నాయి. ఇటువంటి లక్ష్మి ని అనుమానించినందుకు తన్నుతానే నిందించుకున్నాడు. ఇంతలో స్టేషన్ వచ్చింది. ఎవరిమటుకువారు దిగిపోతున్నారు. వెళుతున్న లక్ష్మి ని వెంబడించి పిలిచాడు. కాని లక్ష్మి తిరిగైనాచూడకుండా వెళ్లిపోయింది. ఎంత అహంభావం, ఉద్యోగగర్వం అంటా.. ఇదేనేమో అని అనుకుంటూ నేరుగా వెళ్ళి లక్ష్మిపనిచేసే ఆఫీసు చేరాడు

కొద్దిసేపటిలో తన పాతస్నేహితుడు చంద్రం ఏరా మూర్తీ యిలా వచ్చేశావు. చాల రోజులకు కన్పించావు. అంత ఖులాసా, రా లోపలికి పోదామంటూ చేయిపట్టుకొని లోపలికి తీసుకపొయేడు. యిద్దరు కూర్చొని, తమ చిన్ననాటి ముచ్చట్లుచెప్పుకుంటు ఆనందిస్తున్నారు. తన స్నేహితుడు యీ ఆఫీసులోనే పని చేస్తున్నందుకు ఎంతో ఆనందించాడు మూర్తి. ఏరా మూర్తీ ఏం చేస్తున్నావు ప్రస్తుతం.

ఏమిటి చెయ్యడం బ్రదర్, హాయిగా వేళకు తినడం సుఖంగా తిరగడం, మీ ఆఫీసులో ఏదైనా ఉద్యోగం చూపెడుతావా ?

నీకెందుకురా బాబూ వుద్యోగం. ఏదో మాబోటివారు చేయాలి, కడుపు నింపుకోవాలి, హాయిగా పెద్దలఆస్తితో బ్రతుకుతున్న నీకెందుకు.

నీవెప్పుడిలాగే మాట్లాడుతావ్ చంద్ర అంటూ ఆఫీసులోకి వస్తున్న అమ్మాయిలు 4 గురిని చూచి, మి ఆఫీసులో అడవారుకూడా ఉద్యోగం చేస్తున్నారా అంటూ తన లక్ష్మిని దీర్ఘంగా చూస్తున్నాడు. ఇతనిని చూచి తలవంచుకొని పోతున్న లక్ష్మిని గమనించాడు చంద్రం

ఏంమూర్తీ పనిగానే వచ్చినట్లున్నావు. ఊరకరారు మహాత్ములు, సరేగాని, మీ అమ్మా నాన్న బాగున్నారా?

బాగున్నారుచంద్రం. ఈమధ్య నాన్నగారు జబ్బులోపడి కాస్త తేరుకున్నారు.

అప్పుడే ప్యూన్ కాపితెచ్చి టేబిల్‌పై పెట్టి వెళ్ళాడు. ..ద్దరు కాపీ త్రాగారు.

సార్ వైట్‌పేపర్సు డజన్ యివ్వండి సార్, వర్కు చాల హెవీగా యుంది అంటూ ప్రవేశించింది లక్ష్మి, మూర్తిని చూచి, కొంచెం వెనక్కు జంకింది. పేపర్లు తీసుకొనివెళ్లిపోయిందిసీటుకి, పనిచేయాలనుకుంటుంది కాని చేయలేకపోతూయుంది. మూర్తిని తన హృదయంలో నుంచి మరువలేకపోతూయుంది. పరధ్యానంలో వుండిపోయింది.

భోజనటైమయింది. ఒకరొకరే ఆఫీసు వదలిపోతున్నారు, చంద్రం మూర్తి ఏవో మాట్లాడుతూ పోతున్నారు. పోతున్న మూర్తినిచూచి లక్ష్మి తనలో తాను బాధపడింది. తప్పకుండా తనకోసమే వచ్చాడిక్కడికి, అతనిని ఎంతగా నిందించాను నేవ్రాసిన లేఖనుచూచి ఎంత బాధపడ్డాడో. పిలుస్తున్నా తిరిగిచూడకుండా వచ్చేశాను. చాల బాధపడుతూ భోజనవిషయంకూడా మరచిపోయింది. దూరంగా వస్తున్న చంద్రం, మూర్తిని అలాగే చూస్తూ వుండిపోయింది.

ఏం లక్ష్మీ ఎందుకొచ్చాడికడి కన్కు అనుకుంటున్నావా ?

అవును! ఎందుకొచ్చావు ? వచ్చినవాడివి నాకెందుకు కన్పించావు.

క్షమించు లక్ష్మి ! అపార్థం చేసుకున్నాను, చింతించి క్షమాపణ కోరుకోవాలనే వచ్చాను. నీవు ఏమనుకున్నా సరే.

అతని అవస్థను గ్రహించింది. తను కూడా అతనితో మాట్లాడకుండా వుండలేకపోయింది. మూర్తీ, నీవే నా ప్రేమమూర్తివని, నమ్మాను. కానీ లాభం ఏలోటు లేని నాకు నీ వ్యసనం చాల పీడించింది నిన్ను తొలి చూపులలోనే నా హృదయంలో దాచుకున్నాను. నిన్ను

ప్రేమించడంలో నా జన్మ సార్థకమవుతుందని ఆశించాను. కాని చెప్పినవారి మాటలన్నియు విని నన్ను యిలా బాధ పెట్టావు. ఏనాటికైనా నిజం తెలుసుకొని వస్తావని నాకు తెలుసు. మన శరీరాలు వేరైనా, మన హృదయాలు ఒకటిగానే యుంటాయని అవి విడిపోవని నమ్ముకుని జీవిస్తున్నాను. ఇప్పటికైనా నిజం తెలుసుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా యుంది అంటూ అతని హృదయమ్ముపై వాలిపోయింది.

మూర్తిని ఎప్పుడు కల్సుకుంటామా అని తహతహలాడింది. సైరన్ మ్రోతతో ఆఫీసు వదలింది. ఒక నిమిషములో స్టేషన్ చేరుకుంది. తనకోసమే వేచియున్న మూర్తిని చూచి చిరునవ్వుతో ప్రక్కగా నిలబడింది.

ఏం లక్ష్మీ యిప్పటికి మనసు తేలికపడిందా అంటూ ఆవిడచేతిలోని బ్యాగ్ తీసుకొని రా లక్ష్మీ కాఫీత్రాగి అలా కాసేపు తిరిగివద్దాం. ట్రెయిన్‌కూడా

ఆ ఎవరు అంటూ గబగబా లేవబోయి హ్హా...హ్హా...హ్హా కంగారుపడకండి అటుచూడండి అంటూ అప్పుడే ఉదయిస్తున్న చందమామని చూపెట్టింది.

ఆ చమత్కారివే లక్ష్మీ. ఇంత చమత్కారం లేకపోతే నేనెలా నిన్ను ప్రేమిస్తాను. పోనీ లక్ష్మీ యిన్నిరోజులు నన్ను ఎలా మరచి యుండగలిగావు.

మీరుమాత్రం మరువకుండా జ్ఞాపకం వుంచుకొనే యున్నారా అంది.



లక్ష్మీ ఇది ఆఫీసు అన్నమాట మరచి పోయావా? నే వెళతాను ఆఫీసువేళయినది తొందరగా స్టేషన్‌వచ్చేశేయి. సావకాశంగా మాట్లాడుకుందామనీ బుగ్గపై చిటికవేసి ఆఫీసు బయటపడ్డాడు.

తుపాన్‌వదలిన సముద్రంలా నిర్మలమయింది లక్ష్మీ మనసు. తనలో తాను మురిసిపోయింది. త్వరత్వరగా తనకు తెలియకనే పనులు అయిపోయాయి.

యివాళ 30 నిమిషములు ఆలస్యంగా వస్తుందట అంటూ లక్ష్మీతోకూడా క్యాంటిన్‌లో ప్రవేశించాడు.

కాఫీత్రాగి చల్లగా కబుర్లు చెప్పుకుంటూ ప్రక్కనే ప్రవహిస్తు ఏరువైపు నడచారు. ప్రకృతి సౌందర్యమైన ఒక ఎత్తైన యిసుకతిన్నెపై కూర్చుంది లక్ష్మీ.

ఆ...ఆ...అతను ఎవరో ఇటువైపు చూస్తున్నాడు మూర్తీ అంది లక్ష్మీ.

జరిగినవన్ని మరచి ప్రశాంత జీవితాన్ని గడపుదాము లక్ష్మీ.

నీమాట నేను కాదంటానా మూర్తీ అతని హృదయముపై వాలపోయింది. నాటినుండి లక్ష్మీ యింటికి మూర్తి, మూర్తియింటికి లక్ష్మీ రాకపోకలు జరిగాయి. తమ కోరికల కనుగుణంగా పెద్దలు వారికి వివాహంచేశారు. విడిపోని హృదయాలు అన్నాడు మూర్తి. ★